# పత్రికా ప్రకటన

తేది.27.09.2017.

## సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో హాస్పటల్‌కు సంబంధించిన వేస్టేజిని దొంగిలించిన ఆరుగురు నిందితుల అరెస్టు

## వారి వద్దనుండి సుమారు రూ.2 లక్షల విలువ చేసే వేస్టేజ్ మెటీరియల్ స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.27.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి, ఫైర్ స్టేషను ఎదుఉగా మరియు సింగ్ నగర్ డాబాకొట్లు సెంటరు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఈ ఆరుగురు నిందితులు సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో, రామమందిరం వద్ద గల (సేఫ్ ఎన్‌వరాన్‌మెంట్) నందు నలుగురు పనిచేస్తు వారితో పాటు మరో ఇద్దరు వ్యక్తులతో కలసి హాస్పటల్ వేస్టేజిని దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు రూ.2 లక్షలు విలువ చేసే హాస్పటల్ నందు రోగులకు ఉపయోగించు సిలైన్ బాటిల్స్, వైర్లు, డిస్పోజల్ సిరింజలు, గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ పరికరములు కలిగిన వేస్టేజిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితులు:</u>**

**1) నక్కపల్లి గ్రామానికి చెందిన, కరి శంకర్ (42), గవర్నర్‌పేట, రామమందిరం, వెంకటేశ్వరరావు వీధి (సేఫ్ ఎన్‌వరాన్‌మెంట్ నందు హెల్‌పర్‌గా 15 సం॥ల నుండి పనిచేస్తున్నాడు.**

**2) విజయవాడ, కబేళా సెంటర్, రామరాజ్య నగర్‌కు చెందిన, బుడిగం నవీన్ కుమార్ అలియాస్ నవీన్ అలియాస్ సంపత్ (30), గవర్నర్‌పేట, రామమందిరం, వెంకటేశ్వరరావు వీది(సేఫ్ ఎన్‌వరాన్‌మెంట్ నందు మహేంద్రా గూడ్స్ వెహికల్‌కు డ్రైవర్‌గా పని చేయు చున్నాడు.**

**3) విజయవాడ, పైపుల రోడ్డు, పటేల్ నగర్‌కు చెందిన వద్దాది పోతురాజు అలియాస్ రాజు, గవర్నర్‌పేట, రామమందిరం, వెంకటేశ్వరరావు వీధి (సేఫ్ ఎన్‌వరాన్‌మెంట్) నందు హెల్‌పర్‌గా 15 సం॥ల నుండి పనిచేస్తున్నాడు.**

**4) విజయవాడ, వై.యస్.ఆర్ కాలని, జక్కంపూడికి చెందిన దేవరాజుగట్టు అరవింద్ (30), గవర్నర్‌పేట, రామమందిరం, వెంకటేశ్వరరావు వీధి (సేఫ్ ఎన్‌వరాన్‌మెంట్) నందు మహేంద్రా గూడ్స్ వెహికల్‌కు డ్రైవర్‌గా పని చేయు చున్నాడు.**

**5) విజయవాడ, చిట్టినగర్‌కు చెందిన మాకమ్ నవీంద్ర ప్రసాద్ (24), ప్రస్తుతం విజయవాడ, డాబా కొట్లు సెంటర్ నందు గల స్క్రాబ్ కొట్టులో 3 సం॥ల నుండి పని చేయు చున్నాడు.**

**6) విజయవాడ, పటమటకు చెందిన పైడి సుకుమార్ (41), ప్రస్తుతం విజయవాడ, డాబా కొట్లు సెంటర్ నందు గల స్క్రాబ్ కొట్టులో 6 నెలల నుండి పని చేయు చున్నాడు.**

విచారణలో ఈ ఆరుగురు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని, అనుకున్నదే తడవుగా, ఆరుగురు కలసి గవర్నర్ పేట, రామమందిరం, వెంకటేశ్వరరావు వీధి (సేఫ్ ఎన్‌వరాన్‌మెంట్) నందు నలుగురు పనిచేస్తు హాస్పటల్ నందు రోగులకు ఉపయోగించు సిలైన్ బాటిల్స్, వైర్లు, డిస్పోజల్ సిరింజలు, గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ పరికరములు కలిగిన వేస్టేజిని దొంగిలించి వాటిని సింగ్ నగర్ డాబాకొట్లు సెంటరు వద్ద గల స్క్రాబ్ కొట్టులో వాటిని దాచి నట్లు వెల్లడి కావడంతో ది.27.09.2017వ తేది విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి, ఫైర్ స్టేషను ఎదురుగా మరియు సింగ్ నగర్ డాబాకొట్లు సెంటరు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారివద్దనుండి సుమారు రూ.2 లక్షలు విలువ చేసే హాస్పటల్ నందు రోగులకు ఉపయోగించు సిలైన్ బాటిల్స్, వైర్లు, డిస్పోజల్ సిరింజలు, గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ పరికరములు కలిగిన వేస్టేజిని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- XX --